# రాద్ధాంతము

శ్రీమతి మానాప్రగడ సీతాయమ్మగారు

"ఏమిషే! ఏమిషే! ఎప్పుడుచూసినాగాని రాతలేగాని, పనిఅనవుపాటనవు. ఇల్లాచేస్కుంటే కాపరాలు నడుస్తాయా?" అంది వెంకమ్మ వంటింట్లోనుంచి.

"సరి! సరి! ఇదిగో వస్తున్నాను. కోప్పడొద్దు" అంది సూర్యకాంతము గృహలక్ష్మికి వ్యాసమువ్రాస్తూ.

"సరి! ఎమపోతుంది! మన మెమపోతాం! అబ్బ నీతో పళ్లేక చస్తున్నానే? - ఎదిగినదానవు యింట్లో పనిపాట్లు చేసుకోడంమానేశి ఎప్పుడుచూచినా వేసాలు రాస్తావు. కూటికొస్తాయా? గుడ్డకొస్తాయా? నువ్వు రాయడం అలాగే! వాళ్లు అచ్చేయడం అలాగే! బాగుందివేషం! ఇందుకే పెద్దాళ్లు 'ఆడదానికి చదువొచ్చినా, ముసలాడికి పిచ్చెత్తినా' ఆయింట్లోవుండలేమంచారు" అంది వెంకమ్మ మూతి ముడుచుకుంటూ.

"వస్తున్నానంటే యింతలో అంత చదువెందుకండీ?" అని సూర్యకాంతము వంటింటిలోనికివచ్చి:

"ఏమిటండీ!అంత రాచకార్యం? వస్తున్నానంటే నానామాట్లాడేరు.అదేదో చెప్పేసెయ్యండి?"అంది.

"అయితే కొట్టొచ్చినట్టు మాట్లాడుతావేం? కొట్టాలనివుందా యేమిషి?"

[ఇంతలో పూర్వ సువాసినియగు పొరిగింటి సుబ్బలక్ష్మమ్మగారు దయచేయించి]

"ఏమిషా! వెంకప్పా! చేస్తున్నావు?"

"ఏంచెయ్యడ మేమిషే! నానాబాధగా వుంది. ఈబాధ పళ్లేక చద్దామనుందిగాని ప్రాణంకాస్తా గుటుక్కుమందు" అంది వెంకమ్మ.

"అదేమిషే? వెంకప్పా! అలాఅంచావు! నీకేమిషే? కొడుకు నెలకు యాభైతెస్తూంటే హాయిగా కాలుమీద కాలేసుకుని, రేదోయింత 'రామా కృష్ణా' అంటూ కాలక్షేపం చెయ్యడానికి బదులు యీలాంటి అవాచ్యపు మాటలంచావేమిషే?"అంది సుబ్బలక్ష్మమ్మ.

"మాయింట్లో సంగతి నీకేంతెలుసే? తెలిస్తే అలాఅనవు!"

"నాకేంతెలియదే? తెలిస్తేఅడుగుతానా? ఏం? కొడుకా? కోడలా? తిరుగుబాటు? కుర్రాడు చాలా బుద్ధిమంతుడే! పిల్లకూడా బుద్ధయిందే." అంది సుబ్బలక్ష్మమ్మ.

"బుద్ధుల్చెప్పేదేమిషే! కావలసినంత. ఏదేనా నాకెందుకే? సుబ్బమ్మా! కాలం గడిచిపోయింది. రేపో నేడో అయివున్నాను. వాళ్లే యింకా నాలుక్కాలాలు బతికుండవలసినాళ్లు."

[సుబ్బలక్ష్మమ్మకు ఏమియూ బోధపడలేదు. ఎదుట నిలువబడియున్న సూర్యకాంతమునుజూచి]

"ఏమిషే? సూర్యం! మీఅత్తగారిల్లా అంటారు?"

"నేను యింటిపనులు చెయ్యనట! ఏవేళా చదువుకుంటూ కూర్చుంటానట! ఆవిడేమో చెయ్యలేక చచ్చిపోతున్నాదట. అందుకు!"

"అలాగా! ఎలాగమ్మా ఆ స్తమానం చదువుతూకూచుంటే? ముసలిముండాకూతురు పక్కుర్తి చెయ్యగల్దా, చెప్పు? చదువుకున్నప్పుడు చదువుకోవాలి! పనిచేసుకున్నప్పుడు పనిచేసుకోవాలిగాని."

"సుబ్బత్తా! మీకూ పిచ్చేనా? ఆవిడలాగ అనాలనంటుందిగాని, నేను చెయ్యకపోతే ఆవిడే చేస్తూన్నాదా? నేను ఎప్పుడైనా చదువుకుంటే చూచి ఓర్చలేక యిన్నిమాట లొచ్చేయిగాని."

"ఓసీ! నీ అన్యాయం ఆరా! నే నోర్చలేనంటావా? చదువుకుని సముద్రములో పడుదూ! నాకేం కావాలి?" అంది వెంకమ్మ కళ్లవెంబడి అగ్నికణములురాలుస్తూ.



852

"చూసేరా? సుబ్బత్తా! ఆవిడవాచ్యపుమాటలు. నేనేమిటన్నాను? మీరు వింటూన్నారుకదా?" అంది దీనవదనముతో సూర్యకాంతము.

"చదపురుక్కి రెక్కలొచ్చినట్టు చదువుకుని నాలుగుమాటలు నేర్చుకున్నావు. నిన్నేమండం? మొగుణ్ని వల్లో వేసుకున్నావు. ఎలావస్తే ఆలా పేల్తావు (సుబ్బలక్ష్మమ్మతో) సుబ్బమ్మా! దీని నడకలు రేమీ బాగులేవే. దీని సబ్బులూ, వాసననూనెలూ, వంకపాపిళ్లూ, వాలుజళ్లూ, పైటంగాలు, జాకెట్లు, మొఖానికి పౌడర్లు, వీనులంట షిక్కార్లు చూస్తే సానాళ్లకొంపలో పుట్టినలకింది. ఎల్లాగో ఆపాదబ్రహ్మ బ్రాహ్మ డింట్లో పడేశేడు." అంది వెంకమ్మ.

[ఇంతలో వెంకమ్మకొడుకు ప్రవేశము:]

"అబ్బాయీ! కూచోవోయ్. ఏమిటలావున్నావు?" అంది సుబ్బలక్ష్మమ్మ.

"లేదండీ! టూ డేస్‌నుంచి కొంచెము ఫీవర్ తగుల్తున్నాది. అందుచే నీరసముగా ఉన్నది" అన్నాడు పద్మనాభరావు.

"అయితే బాబూ! ఆస్పత్రికి వెళ్లలేదూ"

"ఇప్పుడు హాస్పటిల్నించే రావడము" అని ఎదుటజూచి "సుబ్బంపిన్నీ! వీళ్లు మళ్లా యుద్ధము చేసేరేమిటి? ఇల్లావున్నారు?" అని అడిగేడు.

"లేదు. నాయనా! ఏమిటో, పెద్ద ముండాకూతురు. పనిచెయ్యలేక సొణుగుతూంది"

"అయితే రొకరు చెయ్యమన్నారు? మేమే చేసుకొందుమే! హాయిగా కాలుమీద కాలువేసుకొని కూర్చొని యింత అనుభవించక లేనిపోని ఘోషలు దీని కెందుకు?" అన్నాడు పద్మనాభరావు.

"నే నంతమట్టుకు నోచుకోలేదు. ఇల్లాంటి కొడుకు, కోడలు వున్నప్పు డింకేమికావాలి?" అంది వెంకమ్మ కళ్లవెంబడి చుక్కలురాలుస్తూ.

"వూరుకో. వెంకప్పా! అన్నిటికీ తప్పులుపడచావు! అబ్బాయి యిప్పుడేం తప్పన్నాడు?" అంది సుబ్బలక్ష్మమ్మ.

"కాదండీ! పిన్నీ! దీనిసంగతి నాకు తెల్సును. మాపిచాయవం ముత్తైదువవలె వుండడంమానేసి, తలదువ్వకుని, తెల్లనిబట్టలు కట్టుకొని, కొంచెము షోకుగా మనిషి కంటబడితే ఓర్వలేదు. అది యెప్పుడైనా పుస్తకం చదువుకొని కూర్చుంటే దీనికొంప పోయినట్టే! ఈపెద్దవాళ్లకున్న పిచ్చే యిది". అన్నాడు పద్మనాభరావు ముఖము చిట్లించుకొనుచు.

"సుబ్బమ్మా! విన్నావా? మొగుడుకూడా మతితప్పేసి తనలో చేర్చుకొన్నాది. వాడిమాటలు వింటున్నావా? ఇంకెందుకు? అకాస్త అనుమానం తీరిపోయింది. సయ్యో? గొయ్యో?" అంది వెంకమ్మ ఏడ్చుచూ.

## అంధకారము

శ్రీమతి పైడిమర్రి సీతాదేవిగారు

ఆశలే హద్దులై వెల్గు యవనికాదె?
అంతులేని దివ్యనానాట్యంపుశాల!
సకలజీవారాసులు యిందు చతురులైన
నటులు; యీపాత్రధారణానంతరమున
యెచటికేగెదరో వీరు యెవ్వడెరుగు?